జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ/కార్యాలయ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | ఆదివారం 15 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 110 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పనాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

సత్యం, ప్రేమ, అహింసతో మోదీని ఓడిస్తాం



- భారత్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ
- వారికి ఆర్థికంగా, వ్యవస్థీకృతంగా ఎంత బలమున్నా... ప్రజలతో మాకున్న ప్రత్యక్ష సంబంధమే గొప్పది
- దేశంలో పదేళ్లుగా ప్రతిపక్షం ఉనికిలో లేదు... ఫాసిస్టు పాలన నడుస్తోంది
- 2024 ఎన్నికల్లో ఓటేసిన 14 కోట్ల మంది ఓటర్లు అర్హులు కారని తేల్చారు
- అలాంటప్పుడు ఆ ఎన్నికలకు చట్టబద్ధత ఎలా వస్తుంది?
- దేశంలో రాజకీయాలు, వ్యాపారాల మధ్య సంబంధం ఏర్పడింది
- పెద్దఎత్తున సమకూరిన నగదు.. రాజకీయ వ్యవస్థను నాశనం చేస్తోంది
- మేం వాళ్లను ద్వేషించదల్చుకోలేదు... ప్రేమ, అహింసతోనే గెలుస్తాం

హైదరాబాద్

దేశం అభివృద్ధి పథంలో నడిచేందుకు ఉపకరించిన వ్యవస్థలను నాశనం చేసి మిలియన్ల కొద్దీ డాలర్లను రాజకీయాల్లోకి జొప్పించారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. పెద్దఎత్తున సమకూరిన నగదు ఈ దేశ రాజకీయ వ్యవస్థను నాశనం చేస్తోందని, రాజకీయాలు, వ్యాపారాల మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడ్డాయని చెప్పారు. ప్రతిపక్షంగా తామేం చేయాలో అన్నీ చేశామని, కానీ వారిని ఏమీ చేయలేకపోయామని, ఇందుకు ఆర్థిక శక్తి, అధికారమే కారణాలన్నారు. ఇలాంటి సమయంలోనే తమకు మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస కొత్త మార్గాలుగా కనిపించాయని చెప్పారు. సత్యం, అహింస, ప్రేమతోనే మోదీని ఓడించి తీరుతామని, ఇందుకు తాము సిద్ధంగా ఉన్నామని, దీన్ని ప్రపంచం చూస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో భారత్‌సమ్మిట్--2026 ముగింపు కార్యక్రమంలో రాహుల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

వీరు రాజకీయాల్లో ఫాసిస్టులు

'ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉన్నప్పటికీ భారత ప్రభుత్వం అనుమతించని కారణంగా రాలేకపోయినా పలు దేశాలకు చెందిన నాయకులు, ప్రముఖులకు క్షమా పణలు చెబుతున్నా. ఇలా అడ్డుకోవడమే మేం ఈ దేశంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నామో తెలియజేస్తుంది. తమకే అన్నీ తెలుసని, అన్నీ అర్థం చేసుకోగలమని, అన్నింటికి సమాధానం ఉందని భావించే వ్యక్తులు అన్ని రంగాల్లో ఉంటారు. వ్యాపార అధిపతులుగా, విద్యావేత్తలుగా కనిపిస్తుంటారు. రాజకీయాల్లో వీరిని ఫాసిస్టులుగా పిలుస్తుంటాం. పదేళ్లుగా ఈ ఫాసిస్టులు అలజడి చేస్తున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఈ ధోరణి కనిపిస్తోంది. భారత్‌లో అయితే మాకు చాలా అనుభవాలున్నాయి. చాలా పాఠాలు నేర్చుకున్నాం. 2014 ఎన్నికలు చాలా భిన్నంగా జరిగాయి. గతంలో అలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. మిలియన్లకొద్దీ డాలర్లను రాజకీయ వ్యవస్థలోకి జొప్పించారు. పూర్తిగా విభిన్న తరహాలో ప్రచారం నిర్వహించారు. అప్పుడు జరిగిన డ్రామా గతంలో ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ఎన్నికల వ్యవస్థలో గట్టి పోటీ ఉంటుంది. కూటములు ఏర్పడతా యి. కానీ అలాంటివేవీ ఈ ఎన్నికల తర్వా త లేవు. ప్రతిపక్షం ఉనికిలో లేకుండా పోయింది. ఒకటి, రెండు రోజులు కాదు దశాబ్ద కాలంగా దేశంలో ప్రతిపక్షం లేదు. పార్టీల పరిస్థితేంటో? అసలు ఏం జరు గుతోందో? మీ మీ పార్టీల సిద్ధాంతాలు ఏ మేరకు సఫలీకృతమవుతున్నాయో రాజకీయ నాయకులు తమను తాము ప్రశ్నించుకోవాలి' అని రాహుల్ గాంధీ చెప్పారు.



ఇబ్రహీంపట్నంలో వైభవంగా సదర్ సమ్మేళనం

- దున్నపోతుల విన్యాసాలతో హోరెత్తిన అంబేద్కర్ చౌరస్తా...
- ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...
- పాల్గొన్న మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, వివిధ పార్టీ నాయకులు...

3

నాడు రాహుల్ హామీ గిగ్ వర్కర్ల సంక్షేమానికి దేశంలోనే ప్రత్యేక చట్టం

- గిగ్ కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల ఆరోగ్య బీమా
- ప్రత్యేక బోర్డు ఏర్పాటు.. గుర్తింపు కార్డులు, ప్రత్యేక నంబర్లతో కార్మికులకు గుర్తింపు
- రాహుల్ గాంధీ చేతుల మీదుగా చట్టం అమలుకు శ్రీకారం
- నిఖిల్ డే తదితరుల సహకారంతో చట్టం రూపకల్పన

2





చేవెళ్లలో భారీగా గంజాయి పట్టివేత!

కారులో తరలిస్తున్న 22 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్ట్.. విజయవాడ నుంచి మహారాష్ట్రకు అక్రమ రవాణా

చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): గంజాయి అక్రమ రవాణాపై చేవెళ్ల పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఫరా కాలేజీ సమీపంలో చేపట్టిన వాహన తనిఖీల్లో కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 22 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఫరా కాలేజీ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ 39 డబ్ల్యూడబ్ల్యూ 6222 నంబరు గల కారును తనిఖీ చేశారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 22 కిలోల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన నక్క నారాయణ (30), రాణిమేకల నాగరాజు (29)లను అదుపులోకి తీసుకున్నారు.

5

నాడు రాహుల్ హామీ గిగ్ వర్కర్ల సంక్షేమానికి దేశంలోనే ప్రత్యేక చట్టం

గిగ్ కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల ఆరోగ్య బీమా

ప్రత్యేక బోర్డు ఏర్పాటు.. గుర్తింపు కార్డులు, ప్రత్యేక నంబర్లతో కార్మికులకు గుర్తింపు

రాహుల్ గాంధీ చేతుల మీదుగా చట్టం అమలుకు శ్రీకారం

నిఖిల్ డే తదితరుల సహకారంతో చట్టం రూపకల్పన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు







శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి): నాటి నుంచి నేటి వరకు దేశ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో గాంధీ కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత కోసం భారత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చిందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక గిగ్ వర్కర్ల చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. నవంబర్ 14న మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఈ చట్టం అమలుకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ మాదాపూర్ లో జయభేరి గ్రౌండ్ లో జరిగిన గిగ్ వర్కర్స్ సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధుల సభలో సీఎం ప్రసంగించారు. 2023లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండుటెండలు, మంచుకొండలను లెక్కచేయకుండా గ్రామాలు, గూడేలు, తండాలు, మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారని గుర్తు చేశారు.ఈ యాత్రలో కేవలం రాజకీయ అంశాలకే పరిమితం కాకుండా పేదలు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని చెప్పారు. వారి కష్టాలను వింటూ, వారి హక్కుల కోసం గొంతుకగా నిలిచారని వివరించారు.భారత్ జోడో యాత్రలో భాగంగా ఆనాడు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు గిగ్ వర్కర్లు రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.రోజంతా కష్టపడుతున్నప్పటికీ వారికి సరైన ఆదాయ భద్రత లేదని, ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలకు అండగా నిలిచే వ్యవస్థ లేదని, తమ హక్కులకు చట్టబద్ధమైన గుర్తింపు కావాలని కోరారని తెలిపారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిగ్ వర్కర్ల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని స్పష్టం చేశారు.

రూ.5 లక్షల జీవిత బీమా.., రూ.10 లక్షల ఆరోగ్య బీమా

గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి గిగ్ వర్కర్‌కు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించే ఏర్పాటు చేశామని వివరించారు. ప్రమాదాలు, అనారోగ్య సమస్యల సమయంలో కార్మికులతోపాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమన్నారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు కార్డులు, ప్రత్యేక గుర్తింపు నంబర్లు అందించే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటివరకు అసంఘటిత రంగంలో పనిచేస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులకు ఈ చట్టం ద్వారా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులు, సంక్షేమం, ఆదాయ భద్రతకు అవసరమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం ఒక బాధ్యతగా తీసుకుందని రేవంత్‌రెడ్డి వివరించారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే దానిని నిలబెట్టుకుంటుందని, ఆ కుటుంబ వారసుడిగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఆయన సమక్షంలోనే అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలను గుర్తించి,వారి హక్కుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ఆయన అందించిన ప్రోత్సాహం మరువలేనిదని చెప్పారు. ఈ చట్టం రూపకల్పన, అమలు ప్రక్రియలో నిఖిల్ డే తదితరులు ఎంతో సహకారం అందించారని ముఖ్యమంత్రి తెలిపారు.ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా వారు అందించిన సహకారం అభినందనీయమన్నారు.గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రభుత్వం.. ఇకపై కూడా వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గిగ్ వర్కర్ల తరఫున రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బాలల దినోత్సవ వేడుకలు -- ప్రిన్సిపాల్ సందేశం

బాపూజీ హై స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...





కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి) పిల్లలే దేశ భవిష్యత్తు, విద్యార్థులే రేపటి భారత పౌరులు. ప్రతి చిన్నారి జీవితంలో విద్య అనేది వెలుగునిచ్చే దీపం వంటిది. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, సమయపాలన, మంచి నడవడిక, సేవాభావం, మానవత్వం వంటి విలువలను అలవర్చుకోవాలి.పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమ. అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.ఓటమికి భయపడకుండా, కష్టపడి చదువుతూ, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలి. తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలి.మా బాపూజీ హై స్కూల్ ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసి, విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తుంది. ఈ బాలల దినోత్సవం ప్రతి చిన్నారి జీవితంలో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలు, విజయాలకు నాంది కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని అన్నారు."నేటి బాలలే రేపటి భారతదేశ నిర్మాతలు -- ప్రతి బాలుడిలో ఒక గొప్ప భవిష్యత్తు ఉంది."

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

ఆకలితో ఎవరూ ఉండకూడదే లక్ష్యం హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయం నుంచే ఈ మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు,భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, బాలల దినోత్సవం సందర్భంగా చిన్నపిల్లలకు మాక్స్ఫర్ స్వీట్ ప్యాకెట్లు లు హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ అందజేశారు. ప్రజలకు కడుపునిండా, ప్రేమతో అన్నప్రసాదం వడ్డించారు. వేడి వేడి అన్నం, పప్పు, కూరలు,పులిహోర, పెరుగన్నంతో పాటు మంచినీటిని కూడా అందించారు. భోజనం చేసిన వారందరూ ఫౌండేషన్ సభ్యులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి అన్నది ఎవరికీ ఉండకూడదనే సంకల్పంతోనే ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. హోప్ ఫౌండేషన్ అంటేనే ఆశ అని, ఆ ఆశను ప్రతి పేదవాడిలో నింపడమే తమ బాధ్యత అని కొండా విజయ్ కుమార్ అన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా జరిగే ఈ అన్నదానానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరిస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన వితరణలో పాలుపంచుకున్నారు.కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్ బ్యాగ్స్ పంపిణీ చేసిన కొండల్ రెడ్డి

ప్లాస్టిక్ నివారణ కోసం 18 వేల గని బ్యాగులు తయారుచేసి కూరగాయ మార్కెట్లో ఉచిత పంపిణీ



శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ 2005.సంవత్సరం స్థాపించి నేటి వరకు 21 వసంతాలు ఐనా నేటి వరకు ప్రభుత్వ స్కూల్ వద్ద ఉచితంగా నోట్ బుక్స్..బ్యాగ్స్. ఆటవస్తువులు తదితరవి ఇచ్చాము,ప్లాస్టిక్ నివారణ కోసం 18 వేల గన్ని బాగులను ప్రత్యేకంగా తయారు చేయించి వివిధ కూరగాయల మార్కెట్ల యందు బస్తిలా యందు ఉచితంగా పంపిణి చేసినము పలు హోటల్ల వద్ద స్టిల్ జెగ్గస్. వాటర్ గ్లాసులు.టీ గ్లాసులు అందించి ప్లాస్టిక్ నివారణ కోసం కృషి చేసాం 21 సంవత్సరం సందర్భంగా శనివారం పాపిరెడ్డి నగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలస్కూల్ కెక్ కట్ చేసి. ప్రధానోపాధ్యాయులు కుర్మా రావు ను, ఉపాద్యులను వెంకట్ రెడ్డి హరీష్ రెడ్డి,విమల, అనిత,తదితరులను ఘనంగా సన్మానం చేసి నామ్ పిల్లలకి స్వీట్స్ బైసికెట్స్ పంపిణి చేసాము ఇక ముందు కూడా మా సంస్థ సేవ కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుంది అనీ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బస్తి వాసులు ఎం.రమేష్, పి.రాంబాబు, ఎస్ పి.రెడ్డి, పాల్గొన్నారు.

మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివి: అనిల్ కుమార్ యాదవ్





శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి): బాలల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల ప్రాంతంలోని శిశు మంగళ అనాథ ఆశ్రమంలో ఉన్న బాలబాలికలకు ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి భారత దేశ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మ దిన సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా నమ్మిన నెహ్రూ కి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన జన్మదినం ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు.శనివారం తెలంగాణ రాష్ట్రం కి విచ్చేస్తున్న రాహుల్ గాంధీ కి స్వాగతం తెలిపారు.గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేకంగా చట్టం చేయడాన్ని అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాబినెట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇబ్రహీంపట్నంలో వైభవంగా సదర్ సమ్మేళనం..

దున్నపోతుల విన్యాసాలతో హోరెత్తిన అంబేద్కర్ చౌరస్తా...

ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...

పాల్గొన్న మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, వివిధ పార్టీ నాయకులు...

మన సంస్కృతి, యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీకగా పేర్కొన్న మల్‌రెడ్డి...







ఇబ్రహీంపట్నం నవంబర్ 14 ప్రజాజ్యోతి: మన సంస్కృతి సాంప్రదాయాలకు, యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీకగా సదర్ సమ్మేళనం అని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గస్థాయిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సదర్ సమ్మేళనం అంబరాన్నంటింది. దున్నపోతుల విన్యాసాలు, యువత ఉత్సాహం, సాంప్రదాయ కళారూపాలు, డప్పు చప్పుళ్లు, జయజయధ్వానాలతో అంబేద్కర్ చౌరస్తా హోరెత్తింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా జరిగిన ఈ వేడుకలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతుల విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకోగా, సదర్ వేడుకల సందడి పట్టణమంతా పండుగ వాతావరణాన్ని నింపింది. యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్: ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డిలకు యాదవ సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. దున్నపోతును ఆడిస్తూ... మల్‌రెడ్డి రంగారెడ్డి అక్కడున్న వారిలో జోష్ నింపారు. సదర్ వేడుకలు కేవలం ఉత్సవాలు మాత్రమే కాదని, యాదవుల ఐక్యతకు, ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు.

పూర్వీకుల ఆచార వ్యవహారాలను కాపాడాలి...

మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ, భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాదవ సోదరులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ఐకమత్యంతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి సైతం వేడుకల్లో పాల్గొని యువతలో ఉత్సాహాన్ని పంచుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యాదవ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు

భారతదేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా “బాలల దినోత్సవం’

’నవంబర్ 14,ప్రజాజ్యోతి పిల్లల బాల్యం పేదరికం, ఆకలి, చదువుల ఒత్తిడి, వివక్ష, వేధింపుల మధ్య నలిగిపోతోంది. పాఠశాలల్లో చదువుకోవాల్సిన చేతులు కుటుంబ పోషణ కోసం పనులు చేయాల్సిన పరిస్థితులు కొనసాగు తున్నాయి. కొందరు విద్యకు దూరమవుతుండగా, మరికొందరు సాంకేతిక పరిజ్ఞానం దుష్ప్రభావాలకు గురవుతున్నారు. బాలల హక్కుల గురించి మాట్లాడుతున్న సమాజంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం అందోళనకరం. ప్రతి సంవత్సరం నవంబర్ 14న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. పిల్లలపై ప్రేమాభిమానాలు చూపిన ఆయన బాలలే దేశ సంపద, వారి అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని భావించారు. అయితే బాలల దినోత్సవం వేడుకలు, ఆటపాటలు, ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, సమాన అవకాశాలు అందుతున్నాయా అని ప్రశ్నించుకోవాలి. నేటి విద్యావ్యవస్థలో మార్కులు, ర్యాంకులే ప్రతిభకు కొలమానాలుగా మారాయి. తల్లిదండ్రుల ఆశలు, విద్యాసంస్థల పోటీ, ఇతర పిల్లలతో పోల్చడం చిన్నారులపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. ప్రతి పిల్లవాడిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి. విద్య అంటే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాదు. ప్రశ్నించే తత్వం, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, మానవీయ విలువలను పెంపొందించడం కూడా





అవసరం.డిజిటల్ సాంకేతికత విజ్ఞానాన్ని అందిస్తున్నప్పటికీ సెల్‌ఫోన్ వ్యసనం, ఆన్‌లైన్ ఆటలు, అనుచిత సమాచారం, సైబర్ వేధింపులు సమస్యలుగా మారుతున్నాయి. పిల్లలకు సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు తల్లిదండ్రులు సమయం కేటాయించాలి. పేదరికం, నిరక్షరాస్యత, అసమానతల కారణంగా బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, పోషకాహార లోపం, లైంగిక వేధింపులు కొనసాగుతున్నాయి. విద్యా హక్కు, పోక్సో చట్టాల అమలు ను మరింత పటిష్టం చేయాలి. ప్రభుత్వాలు నాణ్యమైన విద్య, ఉపాధ్యాయులు, మౌలిక వసతులు, పౌష్టికాహారం, వైద్య సదుపాయాలు కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. ఉపాధ్యాయులు సమానత్వం, సామాజిక స్పృహను నేర్పాలి. నేటి బాలలే రేపటి పౌరులు. వారిలో మానవత్వం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు, దేశభక్తి, పర్యావరణ స్పృహ పెంపొందించాలి. ఏ చిన్నారీ ఆకలితో ఉండకూడదు, విద్యకు దూరం కాకూడదు, వివక్షకు, వేధింపులకు గురికాకూడదు. బాలల హక్కులను కాపాడి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించినప్పుడే భావి భారతం వికసిస్తుంది.

సేకరణ ఆనంద అనుదీప్ (నరసింహారెడ్డి)ప్రజాజ్యోతి

లోయోలా అకాడమీ స్వర్ణోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థుల సందడి.. ‘గోల్డెన్ హోమ్‌కమింగ్’కు 1500 మందికి పైగా హాజరు!





అల్వాల్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) అల్వాల్‌లోని లోయోలా అకాడమీలో గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన ‘గోల్డెన్ హోమ్‌కమింగ్’ అలుమ్ని మీట్ అట్టహాసంగా జరిగింది. కళాశాలలోని ఇండిగో హాల్‌లో నిర్వహించిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వివిధ బ్యాచ్‌లకు చెందిన సుమారు 1500 మందికి పైగా అలుమ్ని సభ్యులు హాజరై సందడి చేశారు. ఐదు దశాబ్దాల విద్యా ప్రస్థానాన్ని, సంస్థతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 1980--83 బ్యాచ్‌కు చెందిన కెమికల్ టెక్నాలజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అశోకా ఇంజినీరింగ్ మహిళా కళాశాల డీన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డి. మురళీధర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ప్రార్థనా గీతాలతో ప్రారంభమై, అనంతరం జ్యోతి ప్రజ్వలనతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథి డి. మురళీధర్ రెడ్డితో పాటు ఫాదర్ థామస్, ఫాదర్ రెక్స్ ఏంజెలో, ఫాదర్ బుచ్చిబాబు ప్రసంగిస్తూ లోయోలా అకాడమీ విద్యా ప్రస్థానం, సంస్థ సాధించిన విజయాలు, విద్యార్థుల అభివృద్ధిలో కళాశాల పాత్రను వివరించారు.అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు మరియా దాస్, జనరల్ సెక్రటరీ చింతల మాణిక్య రెడ్డి కూడా ప్రసంగించారు. ఈ సందర్భంగా చింతల మాణిక్య రెడ్డి చేసిన ప్రసంగం అందరి ప్రశంసలు అందుకుంది. గత 50 ఏళ్లలో లోయోలా అకాడమీ సాధించిన అభివృద్ధిని, విద్యా రంగంలో సంస్థ అందించిన సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో ఫాదర్ బలయ్య నుంచి నేటి ప్రిన్సిపల్ ఫాదర్ బుచ్చిబాబు వరకు సంస్థ అభివృద్ధికి కృషి చేసిన వారందరి సేవలను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బలోపేతమై, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి విశ్వవిద్యాలయంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ డాక్టర్ బుచ్చిబాబు, కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ రెక్స్ ఏంజెలో, సుపీరియర్ ఫాదర్ డాక్టర్ థామస్, అలుమ్ని అధ్యక్షుడు మరియా దాస్, జనరల్ సెక్రటరీ చింతల మాణిక్య రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉప కార్యదర్శి గిల్బర్ట్‌తో పాటు సభ్యులు సిరీష, సుధాకర్ రెడ్డి, రాజేశ్వరి, జానవి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగియగా, అనంతరం కళాశాల క్యాంటీన్‌లో విందు ఏర్పాటు చేశారు. కళాశాలలోని వివిధ బ్లాక్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు, కార్యకలాపాల్లో పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐదు దశాబ్దాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, పాత స్నేహాలను పునరుద్ధరించుకుంటూ సాగిన ఈ గోల్డెన్ హోమ్‌కమింగ్ వేడుకలు ఆత్మీయతకు, అనుబంధాలకు వేదికగా నిలిచాయి.

భారత్ సమిట్ 2026లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్,నవంబర్ 14,(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భారత్ సమిట్ 2026 కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.సుమారు 70 దేశాలకు చెందిన ప్రతినిధులు, రాజకీయ నాయకులు, విధాన రూపకర్తలు, మేధావులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైన ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రపంచ రాజకీయ పరిణామాలు, కృత్రిమ మేధస్సు(ఏ ఐ), వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.సదస్సులో చర్చించిన అంశాలను ఆసక్తిగా తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమై వివిధ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారం, సమానత్వం, అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకునే ఈ ప్రతిష్ఠాత్మక వేదికలో జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొనడం విశేషం.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్ సమిట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని పరమేశ్వర్ రెడ్డి వ్యక్తం చేశారు,

డాక్టర్ బీట్రైస్ ఆన్‌కు ఉత్తమ ఎండోక్రైనాలజిస్ట్ అవార్డు26



హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : నిమ్స్ ఆసుపత్రి ఎండోక్రైనాలజీ విభాగాధిపతి, అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ బీట్రైస్ ఆన్‌కు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఎండోక్రైనాలజిస్ట్ అవార్డు–26 ప్రదానం చేశారు. పంజాగుట్టలోని నిమ్స్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్, డీన్, డైరెక్టర్ షకీలా కణం అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం మధుమేహానికి ప్రధాన కారణాలని తెలిపారు. డా.బీట్రైస్ ఆన్ మాట్లాడుతూ ప్రతిరోజూ 30 నిమిషాలు నడవడం, వ్యాయామం, యోగా, ధ్యానం ద్వారా మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చని సూచించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రం నుంచి ఏటా ఒక్కరిని ఈ అవార్డుకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ డా.అక్తర్ అలీ, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంబర్తి రవీంద్ర, విద్యావేత్త మిత్ర జూన్ బునియన్, కోఆర్డినేటర్లు గడ్డమీది వేణుగోపాల్, బిచ్చుకారి సూర్యతో పాటు నిమ్స్ ప్రొఫెసర్లు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని డాక్టర్ బీట్రైస్ ఆన్‌కు అభినందనలు తెలిపారు.

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు,





ఉప్పల్, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):శనివారం రోజున లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మన భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ డాక్టర్ జోసఫ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి థాయిలాండ్ లోని సెయింట్ గాబ్రియల్ పాఠశాలకు చెందిన అతిధి రెవరెండ్ బ్రదర్ నికోలస్ ఫిరానంత్ ఆయన సమన్వయ కర్త నటయా ఫోన్సుదెట్ విచ్చేసి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితోపాటు లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యా సమన్వయ కర్తలు మైథిలి, సుష్మ, లక్ష్మీ పాఠశాల బాలుర ప్రతినిధి మాస్టర్ సేహర్ష్ బాలికల ప్రతినిధి భావన పాల్గొని విద్యార్థులను ఉత్సాహ పరిచారు,ముందుగా ఈ కార్యక్రమాన్ని ప్రార్థన గీతం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ డాక్టర్ జోసఫ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకతను అలవర్చుకొని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు పాఠశాల సహాయక సిబ్బంది ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు, వినోద భరితమైన ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు నింపాయి.ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందాన్ని ఉత్సాహాన్ని నింపడమే కాకుండా పాఠశాల కుటుంబమంతా ఒకచోట చేరి బాలల పట్ల తన ప్రేమాభిమానాలను పంచుకునే మధురమైన సందర్భంగా నిలిచాయి. చివరగా జాతీయగీతంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

కార్తీక మాసంలో అన్నదానంతో సేవా స్ఫూర్తి!

ఉరడి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ





చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదాన ప్రభువు ఉరడి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పాల్గొని ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్తీక మాసంలో దైవదర్శనంతో పాటు అన్నదానం చేపట్టి సేవాభావాన్ని చాటుకున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే మహాదానమనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. అన్నప్రసాద వితరణతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో రామా గౌడ్, గోనే కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య, జంగారెడ్డి, పుల్లపల్లి పృథ్వీరాజ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి భారీగా చేరికలు

ఈటల రాజేందర్ సమక్షంలో వందమంది కార్యకర్తలు కాషాయ కండువా

ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ కార్యకర్తలు





బోయిన్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, ఎంపీ ఈటల రాజేందర్ నాయకత్వంపై విశ్వాసంతో ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్లకు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అంజయ్య నగర్‌కు చెందిన కాసు అశోక్ యాదవ్, రాజు ముదిరాజ్, బాలరాజు, మల్లేష్, శ్రీధర్ యాదవ్, శ్రీను, సుబ్బు, ఎల్లస్వామి, యశ్వంత్, నర్సింహ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు శేఖర్, జిల్లా నాయకులు ముత్తి రవికుమార్, హర్జీత్ సింగ్, మక్కల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో నూతన గ్రంథాలయం ప్రారంభం

బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గోపాల్ రెడ్డి





చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా గడుపుతూ వారిలో ఆనందాన్ని నింపారు. చిన్నారులతో సరదాగా ముచ్చటించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో నేటితో ముగిసిన స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో

అలరించిన కూచిపూడి నృత్యం

ఉప్పల్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం లో గత పద్నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న "స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో" నేటితో ముగిసింది. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నిరంజనా నాగరాజు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, పుష్పాంజలి, గరుడ గమన, నమశ్శివాయతే, జతిస్వరం, లలిత హారతి, చక్కని తల్లికి, ఝుమ్ ఝుమ్ తనను, ఇందరికి



భయము, రామచంద్రయ్య మొదలైన అంశాలను కళాకారులూ శివారాధ్య, భవ్యశ్రీ.సహస్ర, ప్రణవి, రచన, పూర్వి, కావ్య శ్రీ, నిత్య, రిత్తన్యా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

బాలలే భావి భారత పౌరులు

గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు కంబాక్స్ లు అందజేత



కొత్తూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి) నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు చిన్నప్పటినుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులకు సొంత నిధులతో పుస్తకాలు,పెన్నులు,కంబాక్సు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, పిల్లల హక్కులు- చదువు, సంక్షేమం తదితతర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ దీపిక,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల నవ్వుల్లో ఎలిగిన బాలల దినోత్సవం

నెహ్రూ తాతకి ఘన నివాళులు

పువ్వులతో పాటలతో చిరునవ్వులతో సాగిన వేడుక అంగన్వాడీలో కనువిందు చేసిన చిన్నారులు



నందిగామ నవంబర్ 14 ప్రజా జ్యోతి నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ధనమ్మ ఆధ్వర్యంలో నెహ్రూ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ధనమ్మ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పిల్లల ప్రియమైన చాచా నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు నెహ్రూ పిల్లలు అంటే ఎంతో ఇష్టం పిల్లలే దేశ భవిష్యత్తును కాపాడుతారని అన్నారు అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తే ఈ చిన్నారుల భవిష్యత్ బంగారు బాట అవుతుందని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు

సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలపై చైతన్యం పెంచాలి

కొత్తూర్ సీఐ నాగార్జున రెడ్డి

బిర్లా కంపెనీలో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం



కొత్తూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి) ప్రజలకు,యువతకు సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై ఉద్యోగులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలి కొత్తూర్ సీఐ నాగార్జున రెడ్డి సూచించారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ బిర్లా కంపెనీలో సుమారు 120 మంది ఉద్యోగులకు కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు గంజాయి వలన కలిగే అనర్థాలపై,సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు.గంజాయి, పేకాట, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున రెడ్డి హెచ్చరించారు.

చిన్నారులతో బాలల దినోత్సవ వేడుకల్లో జంపన ప్రతాప్



బోయిన్ పల్లి, నవంబర్ 14.(ప్రజా జ్యోతి): భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ అన్నారు. న్యూ సిటీ కాలనీలోని రోజ్ పెటల్స్ ప్లే స్కూల్‌లో చిన్నారులకు నోట్‌బుక్స్, స్టేషనరీ, బిస్కెట్లు పంపిణీ చేశారు.న్యూ బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీ సాయి గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. గౌతమ్ మోడల్ స్కూల్ వార్షికోత్సవంలో భాగంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభాత్ నగర్ పార్కులో గేటు ఏర్పాటుకు ప్రత్యామ్నాయ స్థలం పరిశీలన

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 14: (ప్రజా జ్యోతి) చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ పార్కులో వాకర్స్‌కు ఇబ్బందులు కలగకుండా గేటును పక్కనే ఉన్న దేవాలయం సమీపంలో ఏర్పాటు చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులకు సూచించారు. పార్కును రెండు భాగాలుగా విభజించవద్దని స్థానికులు కోరడంతో ఆయన అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. దేవాలయం పక్కన గేటు ఏర్పాటు చేసి, తొలగించాల్సి వస్తే వాచ్‌మెన్ గదికి బదులుగా కొత్త గది నిర్మించాలని, పార్కులో వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరించాలని సూచించారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి దేవాలయం పక్కనే గేటు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు విశ్వకుమార్, అనిత, భారతి, మాజీ కార్పొరేటర్ విఠల్ రెడ్డి, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, త్రివేది, జయశ్రీ, గట్టు శీను, రమణారెడ్డి, కాలనీ అధ్యక్షుడు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చేక్కులను పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు





ఉప్పల్, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):రామంతాపూర్ డివిజన్ లో శనివారం సీఎం సహాయనిధి చేక్కులను మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్నా నాగేశ్వరరావు పిలుపు మేరకు వారి ఇంటివద్దకు వెళ్లి చెక్కులను పంపిణి చేశారు లబ్ధిదారులు రాజశేఖర్,
రూ .55,500/-(నేతాజీ నగర్)నస్రత్ సుల్తానా,
రూ,39,000/(ఇందిరానగర్)
పాపయ్య .రూ .21,000/- (ఆర్ టీ సి కాలనీ)
కమలమ్మ .రూ.25,500/- (వివేక్ నగర్)
భారతి .రూ.26,500/-(కేసిఆర్ నగర్)
ఈ కార్యక్రము లో బిఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, మోహన్ బాబు ,ఆపిల్ శ్రీనివాస్ ,రాజు ,మద్దూరి శ్రీనివాస్ ,లడ్డు ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రూ.500 కోట్లతో ఆస్టర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

2027 మార్చి నుంచి 300 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు



హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్‌లో వైద్య సేవలను విస్తరించే లక్ష్యంతో ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ కొండాపూర్‌లో రూ.500 కోట్ల పెట్టుబడితో 300 పడకల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆసుపత్రిలో 2027 మార్చి నుంచి వైద్య సేవలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా రెండేళ్లలో రూ.4 వేల కోట్ల పెట్టుబడులతో 4 వేల నుంచి 4,400 పడకలను అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చి, మొత్తం సామర్థ్యాన్ని 15 వేల పడకలకు పైగా పెంచనున్నట్లు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సీఈఓ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ హైదరాబాద్ తమ విస్తరణ ప్రణాళికలో కీలకమని పేర్కొన్నారు. ఇండియా-2 సీఈఓ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ కొత్త ఆసుపత్రితో హైదరాబాద్‌లో ఆస్టర్ హాస్పిటళ్ల సంఖ్య ఎనిమిదికి, పడకల సామర్థ్యం 1,700కు పైగా చేరుతుందని వెల్లడించారు. కొత్త ఆసుపత్రిలో 100 క్రిటికల్ కేర్ పడకలు, 10 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్మో తదితర సదుపాయాలతో పాటు 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండనున్నాయని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన యువకుడు

పింఛన్ కోసం దరఖాస్తు చేసినా జాబితాలో దక్కని చోటు

తలకొండపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన దుబ్బ మహేష్ (28) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు పనిచేయని పరిస్థితిలో జీవనం సాగిస్తున్నాడు.చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన మహేష్‌కు ప్రస్తుతం జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఒకప్పుడు కష్టపడి పని చేసుకుంటూ బతికిన మహేష్ జీవితం ఒక్క ప్రమాదంతో తలకిందులైంది.ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. రోజువారీ అవసరాలకు కూడా ఇతరులపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది.కూలి పని చేయలేక,ఆదాయం లేక పూట గడవడం కూడా కష్టంగా మారింది.తన దయనీయ పరిస్థితిని గుర్తించి ప్రభుత్వం ద్వారా దివ్యాంగ పింఛన్ పొందేందుకు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు.పింఛన్ మంజూరుకు అవసరమైన అన్ని పత్రాలను సైతం అధికారులకు సమర్పించాడు. అయినప్పటికీ శనివారం విడుదల చేసిన పింఛన్ లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు.ఈ సందర్భంగా తనకు పింఛన్ ఎందుకు మంజూరు కాలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడు.తనలాంటి నిరుపేద,తల్లిదండ్రులు లేని దివ్యాంగుడికి పింఛన్ అందకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.తనలాంటి అభాగ్యులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మహేష్ పరిస్థితిని పరిశీలించి,అర్హతలను ధ్రువీకరించి,నిబంధనల ప్రకారం దివ్యాంగ పింఛన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బాధితుడు కోరుతున్నారు.మహేష్ కు పింఛన్ అందితేనే కనీసం మందులు,భోజనానికి ఇబ్బంది లేకుండా బతుకుతాడని గ్రామస్తులు చెబుతున్నారు.



బాలల చదువుకు ‘ఆదర్శ’ చేయూత!

ఆలూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నోట్‌బుక్స్, రైటింగ్ ప్యాడ్స్, గ్రంథాలయ పుస్తకాల పంపిణీ

బాలల దినోత్సవం సందర్భంగా మన ఆదర్శ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం





చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మన ఆదర్శ సొసైటీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, రైటింగ్ ప్యాడ్స్‌తో పాటు గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడేలా విద్యా సామగ్రిని అందించడం పట్ల పాఠశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. చేవెళ్ల మున్సిపల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియమకమైన ఎండి అజీమ్ ను మన ఆదర్శ సొసైటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మన ఆదర్శ సొసైటీ అధ్యక్షుడు ఎస్. నర్సింహులు, ఉపాధ్యక్షుడు ఎం.డి. అజీమ్, ప్రధాన కార్యదర్శి ఎం. మాణిక్యం, కోశాధికారి సి. వెంకటేష్, కో-ఆర్డినేటర్ కె. సంగమేష్, ముఖ్య సలహాదారు జె. చంద్రం, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో భారీగా గంజాయి పట్టివేత!

కారులో తరలిస్తున్న 22 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్ట్.. విజయవాడ నుంచి మహారాష్ట్రకు అక్రమ రవాణా

చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): గంజాయి అక్రమ రవాణాపై చేవెళ్ల పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఫరా కాలేజీ సమీపంలో చేపట్టిన వాహన తనిఖీల్లో కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 22 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఫరా కాలేజీ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ 39 డబ్ల్యూడబ్ల్యూ 6222 నంబరు గల కారును తనిఖీ చేశారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 22 కిలోల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన నక్క నారాయణ (30), రాణిమేకల నాగరాజు (29)లను అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో విజయవాడ నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు నక్క నారాయణపై గతంలోనూ గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లా డొంకరాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు గుర్తించారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ అక్రమ రవాణా వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు.





పుస్తకాలతోనే విజ్ఞాన వికాసం

ఈర్లపల్లి సర్పంచ్ లావణ్య రాజశేఖర్
ఈర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): విద్యార్థుల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని ఈర్లపల్లి గ్రామ సర్పంచ్ లావణ్య రాజశేఖర్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ, రంగారెడ్డి జిల్లా వారి సహకారంతో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంథాలయాన్ని శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం, భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని చిన్ననాటి నుంచే పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇతర సహకారదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గ్రంథాలయం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె. దయాకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వాసవి, ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.13,500 ఎక్స్‌గ్రేషియా మంజూరు

లబ్ధిదారురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత
మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



బోయిన్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి న్యూ బోయిన్‌పల్లికి చెందిన దివంగత అడోని సరస్వతి కుటుంబానికి రూ. 13,500 ఎక్స్‌గ్రేషియా మంజూరైంది.కంసరి బజార్ , పెద్ద తొక్కట్ట, న్యూ బోయిన్‌పల్లికి చెందిన అడోని సత్యనారాయణ భార్య దివంగత అడోని సరస్వతి కుటుంబానికి మంజూరైన ఈ ఆర్థిక సహాయాన్ని ఆమె అల్లుడు శ్రీనివాస్‌కు జేఎంఆర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం మంజూరుకు సహకరించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్ ఎప్పుడూ నా అభిరుచిగానే ఉంది





హైదరాబాద్ (ప్రజాజ్యోతి) ఒక దశాబ్దానికి పైగా పవన్ కుమార్ కొండవీటి యూఏఈలో వ్యాపారాలను అభివృద్ధి చేస్తున్నారు. ఆయన పారిశ్రామిక ప్రయాణంలో హెల్త్‌కేర్ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు దుబాయ్‌కు చెందిన ఈ వ్యాపారవేత్త తన అనుభవాన్ని పూర్తిగా భిన్నమైన రంగంలోకి తీసుకెళ్తున్నారు. 2026 అబుదాబి ఽ10లో పాల్గొంటున్న ఆరు ఫ్రాంచైజీలలో ఒకటైన ఎమిరేట్స్ ఈగల్స్‌కు ఆయన సహ యజమానిగా వ్యవహరిస్తున్నారు. జనరా హెల్త్‌కేర్ యజమాని అయిన కొండవీటి గత పది సంవత్సరాలకు పైగా దుబాయ్‌లో తన వ్యాపార ప్రయోజనాలను విస్తరించుకుంటూ, హెల్త్‌కేర్‌తో పాటు ఇతర రంగాల్లోనూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. క్రికెట్‌లో ఆయన పెట్టుబడి ఈ క్రీడ పట్ల ఆయనకు ఉన్న చిరకాల అభిరుచిని, యూఏఈకి మించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించగల బ్రాండ్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. కొండవీటి మాట్లాడుతూ, “క్రికెట్ ఎప్పుడూ నా అభిరుచిగానే ఉంది. అయితే ఫ్రాంచైజీ యజమానిగా ఈ క్రీడలో భాగం కావడం పూర్తిగా భిన్నమైన అనుభవాన్ని అందిస్తుంది అన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం...మన ప్రాంత అభివృద్ధి సోపానం: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి) సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి శ్వేతా శుభం వద్ద సుమారు 5.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రజల కోసం అయినా మౌలిక వసతులను కల్పించామని, రోజురోజుకు వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణీకరణకు అనుగుణంగా కొంపల్లి ప్రాంతంలోని అన్ని కాలనీలలో త్రాగునీటి సమస్య, పారిశుధ్య సమస్య, సిసి రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శ్వేత శుభం చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సెక్రెటరీ రమేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి దామోదర్ పుట్ట, కోశాధికారి శివ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు వినయ్ కుమార్, సుబ్రజిత్ నాథ్, జోగి జోగా రావు, వాణి, కాలనీ వాసులు పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి వినోద్ కుమార్, నాయకులు వేణు, ఎండి. ఖాదర్ (షన్ను భాయ్), కిట్టు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇనార్బిట్ మాల్‌లో అందుబాటులోకి 200 బ్రాండ్లు

హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) : విశాఖపట్నంలోని ఇనార్బిట్ మాల్‌లో 200 బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయని నిర్వాహకులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ విభాగాల్లో హెచ్‌అండ్‌ఎం, మార్క్స్ అండ్ స్పెన్సర్, షాపర్స్ స్టాప్, మ్యాక్స్, ఆర్‌అండ్‌బీ, పాంటలూన్స్, ఫరెవర్ న్యూ, లీవైస్, బ్రూక్స్ బ్రదర్స్, చార్ల్స్ టిర్విట్, అర్మానీ ఎక్స్చేంజ్, టామీ హిల్‌ఫిగర్, కాల్విన్ క్లైన్, లాకోస్ట్, నైకీ, ఏజియో లక్స్; ఆభరణాల విభాగంలో మలబార్ గోల్డ్, ఇంద్రియ, గృహాలంకరణలో బాన్‌ట్రూ, ఆహార, పానీయాల విభాగంలో స్టార్‌బక్స్, థర్డ్ వేవ్ కాఫీ, వినోద విభాగంలో ఏఏఏ సినిమాస్, హామ్‌లీస్, టైమ్‌జోన్ అందుబాటులో ఉన్నాయని మాల్ తెలిపారు. ఈ మైలురాయితో నగరంలో షాపింగ్, వినోద సదుపాయాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.



రావులపల్లిలో బాలసభ

చిన్నారుల సమస్యలు విన్న సర్పంచ్.. పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం





చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): బాలల హక్కులు, వారి సమస్యలపై చర్చించేందుకు బాలల దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో శనివారం బాలసభ నిర్వహించారు. మండల ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల సమస్యలను ప్రజాప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థుల్లో పుస్తక పఠన అలవాటును పెంపొందించేందుకు గ్రంథాలయం ఉపయోగపడుతుందని, విద్యార్థులు పుస్తకాలను చదువుతూ జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాలసభలో చిన్నారులు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ల అనూష అంజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కె. లింగం, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహర్షి విద్యాలయంలో బాలల సందడి

విజేతలకు బహుమతుల ప్రదానం.. ఉత్సాహంగా వేడుకలు



చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మహర్షి విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గత వారం రోజులుగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఇంజనీరింగ్ పనులపై జోనల్ కమిషనర్ సమీక్ష

జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్



శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి): జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) విభాగపు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్.ఈ అన్ని సర్కిళ్ల ఈఈలు డిఈఈలు ఏఈలు హెచ్.డి తదితర అధికారులు పాల్గొన్నారు.జోన్ పరిధిలో జరుగుతున్న మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, క్రీడా ప్రాంగణాలు 'వర్క్ ఫ్రమ్ పార్క్ వన్ వార్డ్ ఎవ్రీ డే వంటి వివిధ అభివృద్ధి పనుల పురోగతిని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులకు జోనల్ కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు.రికార్డులు ఉ బోర్డుల ఏర్పాటు: పూర్తయిన అన్ని పనులకు సంబంధించిన ఎం.బి. రికార్డులను వెంటనే నమోదు చేయాలి.పనులు పూర్తయిన ప్రతి ప్రాంతంలో తప్పనిసరిగా వర్క్ కంప్లీషన్ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు,ఆ పనులకు సంబంధించిన వీడియోలను చిత్రీకరించి పీ.ఎం.యూ కు పంపించాలి.ఫిర్యాదుల సత్వర పరిష్కారం మై క్యూర్ ఫిర్యాదులతో పాటు, ఎక్స్,పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలు ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించాలి. నాణ్యత ఉ ఐకానిక్ ప్రాజెక్టులు,చేపట్టే ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. ఫుట్‌పాత్‌లు,శ్మశాన వాటికలు జంక్షన్లు, ఫ్రీ-లెఫ్ట్‌ల ఏర్పాటు,నీరు నిలిచే ప్రాంతాల పరిష్కారం వంటి ఐకానిక్ ప్రాజెక్టులను మరింత ఎక్కువ సంఖ్యలో చేపట్టాలి.నూతన పనుల ప్రారంభం ఇటీవల మంజూరైన ఇంకుడు గుంతల పనులు,విలీన ప్రాంతాల డ్రైనేజీ ప్యాకేజీ పనులను తక్షణమే క్షేత్రస్థాయిలో ప్రారంభించే అంశంపై సమావేశంలో చర్చించి, తగు సూచనలు చేశారు.

ప్రముఖ సినీనటుడు గిరిబాబు (80) కన్నుమూత..! తెలుగు సినీ పరిశ్రమలో విషాదం



ఉప్పల్,నవంబర్ 14, (ప్రజాజ్యోతి) తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన ప్రముఖ సినీనటుడు గిరిబాబు (80) కన్నుమూశారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తో తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. 1946 జూన్ 8న ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించిన గిరిబాబు 1973లో 'జగమే మాయ' చిత్రంతో విలన్‌గా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు అనంతరం విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 600కు పైగా చిత్రాల్లో నటించి మెప్పించారు. నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా తెలుగు చిత్ర పరిశ్రమకు సేవలందించారు, తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న గిరిబాబు మరణం సినీ రంగానికి తీరని లోటుగా నిలవనుంది.

నేటి బాలలే.. రేపటి భావి భారత పౌరులు

పల్లవి కిడ్స్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..
ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



చేవెళ్ల, నవంబర్ 14(ప్రజా జ్యోతి): చేవెళ్లలోని పల్లవి కిడ్స్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సృజనాత్మకతను అలవర్చుకోవాలి. చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభాపాటవాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో త్వరలో సిమెంట్ రోడ్ల నిర్మాణం

మంచినీటి పైపులైన్ల ఏర్పాటు పూర్తి-రోడ్ల నిర్మాణ పనులపై కాలనీ లో పర్యటన



ఉప్పల్, నవంబర్ 14, (ప్రజాజ్యోతి): నాచారం డివిజన్‌లోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఇప్పటికే డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టే సమయంలో మంచినీటి పైపులైన్ల సమస్య ఉన్నట్లు గుర్తించడంతో, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో కాలనీ మొత్తంలో నూతన మంచినీటి పైపులైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. మంచినీటి పైపులైన్ల పనులు పూర్తయిన నేపథ్యంలో, త్వరలో చేపట్టనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన నిమిత్తం శనివారము బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కాలనీవాసులు సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని, కాలనీలో రహదారులను విశాలంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. కాలనీవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సూరజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, కాలనీ అధ్యక్షులు మక్తాల శేఖర్ గౌడ్, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే భవితకు బాట

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి
మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి





చేవెళ్ల, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ, ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర భారతిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, షీల్డులు అందజేసి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొని తమలోని ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడిన వేముల కొండమ్మ మృతి కార్మిక లోకానికి తీరని లోటు: గూడ ఐలయ్య గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి) కార్మిక నాయకురాలు వేముల కొండమ్మ ఆకస్మిక మరణం కార్మిక లోకానికి తీరని లోటు సంతాపని ప్రకటించిన ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ సాయిబాబా నగర్ కు చెందిన కార్మిక నాయకురాలు శ్రీమతి వేముల కొండమ్మ నిన్న మధ్యాహ్నం గుండెపోటుతో మరణించినది మహిళ కార్మికుల కోసం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో పని చేసేదని కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యజమాన్యాలతో పోరాడి నిలబడిన కార్మికురాలు వేముల కొండమ్మ మరణం చాలా బాధాకరమని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు వారి పార్థివ దేహానికి ఐ ఎన్ టి యు సి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు హెచ్ఎంటి కార్మిక నాయకుడు కృష్ణ గౌడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎండి చాంద్ పాషా జండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఐఎన్టీయూసీ మహిళా కమిటీ సభ్యులు అచ్చమ్మ సీతమ్మ రమ్య ఇతరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారుడ

రాహుల్ గాంధీ గీగ్ వర్కర్స్ పాదయాత్రలో పాల్గొన్న వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



ఉప్పల్ నవంబర్ 14(ప్రజాజ్యోతి): రాహుల్ గాంధీ గారి పాదయాత్రకు మద్దతుగా విశాల్ మార్ట్ నుండి ప్రారంభమైన పాదయాత్రలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా నాయకులు ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వెంక రెడ్డి డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ కిషోర్ బాలయ్య అరుణ్ సాయి భాను నరేష్ పాలబలయ నరసింహ చారి చోట రాజేష్ నాగేష్ శివ సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు

విద్యతో ఎదగాలి.. వివక్షను తరిమేయాలి!

మహనీయుల ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలి
ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ



చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి): విద్యార్థులతోనే సమాజంలో సమూల మార్పు సాధ్యమని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. చేవెళ్లలో ఎమ్మార్పీఎస్, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు కొండాపురం మల్లేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. సమాజంలో కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, అణచివేత, అసమానతలు తొలగాలంటే విద్యార్థులు చైతన్యవంతులు కావాలన్నారు. మాదిగ విద్యార్థులు చదువుకు ప్రాధాన్యతనిస్తూ విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభిస్తున్న రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. బుద్ధుడు, పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, కాన్షీరాం, మందకృష్ణ మాదిగ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగాళ్ల ప్రవీణ్ మాదిగ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్ మాదిగ, వెంకటేష్ మాదిగ, లింగం సాయి మాదిగ, దాసరి నాగేష్ మాదిగ, రాజేందర్ మాదిగ, చంటి మాదిగ, శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్

సర్పంచ్ అయిన కొద్ది రోజుల్లోనే గ్రామ రూపురేఖలే మార్చేస్తున్నాడు

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని తండాకు ఇప్పుడు మహర్దశ







కొత్తూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి) నందిగామ మండలం సిడి తాండ గ్రామపంచాయతీ.. ఒకప్పుడు అభివృద్ధి అంటే ఏమిటో తెలియని గ్రామం. రోడ్లు అంటే మట్టి రోడ్లు, వర్షం వస్తే బురద, డ్రైనేజ్ అంటే వీధుల్లోనే మురుగు నీరు. అలాంటి గ్రామం ఇప్పుడు ఒక్కసారిగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. దానికి కారణం ఒక్కరే – సర్పంచ్ గబ్రు చౌహాన్.

సర్పంచ్ అయిన వెంటనే పనిలోకి..!

చాలామంది సర్పంచ్ అయ్యాక కుర్చీలో కూర్చుని ఫొటోలకు పోజులిస్తారు. కానీ గబ్రు చౌహాన్ అలా కాదు. సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజుల్లోనే గ్రామంలో ఏం కావాలో లిస్ట్ తయారు చేసి, ఒక్కో పనిని మొదలుపెట్టాడు.

ప్రజలు ఏళ్లుగా కోరుకుంటున్న పనులు ఇప్పుడు ఒక్కొక్కటిగా పూర్తవుతున్నాయి. ఇప్పటివరకు ఆయన మొదలుపెట్టిన అభివృద్ధి పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా తండా ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య మురుగు నీరు. ఇళ్ల ముందు నిలిచే నీరుతో దోమలు ప్రబలి రోగాలు వచ్చేవి. ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.సీసీ రోడ్లు నిర్మాణం తో మట్టి రోడ్లు, గుంతల రోడ్లు పోయి, ఇప్పుడు గ్రామంలో సిమెంట్ రోడ్లు వస్తున్నాయి. వృద్ధులు, పిల్లలు, మహిళలు ఇప్పుడు ధైర్యంగా నడవగలుగుతున్నారు. వర్షం వచ్చినా బురద భయం లేదు.అంగన్వాడీ భవన నిర్మాణం చేపట్టడంతో

చిన్న పిల్లలు, గర్భిణీ మహిళల కోసం అంగన్వాడీ భవనం లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కొత్త అంగన్వాడీ భవన నిర్మాణం చేపడుతున్నారు. పిల్లల భవిష్యత్తుకు పునాది వేస్తున్న పని ఇది. ఇవే కాకుండా తాగునీరు, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి పనులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు.

ఎమ్మెల్యే శంకర్ సహకారం

ఈ అభివృద్ధి వెనుక షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం కీలకంగా ఉంది. సర్పంచ్ గబ్రు చౌహాన్ ఏ పని అడిగినా, ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయిస్తున్నారు. ఎమ్మెల్యే అండ, సర్పంచ్ కష్టం కలిస్తే గ్రామం ఎలా మారుతుందో చాకలిగుట్ట తండానే ఉదాహరణగా నిలుస్తోంది.

ఉప సర్పంచ్ గానే నాంది పలికాడు..!

గబ్రు చౌహాన్ కు ఇది కొత్త కాదు. మొదట్లో ఉమ్మడి రంగాపూర్ గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్ గా ఉన్నప్పుడే అభివృద్ధికి నాంది పలికాడు.అప్పుడే తన తండా,గ్రామం కోసం తిరిగి, అధికారుల చుట్టూ తిరిగి, నిధులు తెచ్చి పనులు చేయించిన అనుభవం ఆయనకు ఉంది. ఆ అనుభవమే ఇప్పుడు చాకలిగుట్ట తండా సర్పంచ్ గా ఆయనకు ఉపయోగపడుతోంది.సర్పంచ్ అంటే కుర్చీ కాదు, బాధ్యత. గ్రామం కోసం పని చేయడమే నా పని" అంటారు గబ్రు చౌహాన్. ఆయన చేస్తున్న అభివృద్ధి చూసి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఎవరూ పట్టించుకోని మా తండాకు ఇప్పుడు మంచి రోజులు వచ్చాయి.సర్పంచ్ చెప్పిన ప్రతి పనిని చేసి చూపిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.ముమ్ముందు సిడి తాండ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లడానికి ఆయన కంకణం కట్టుకున్నారు.

ఆయన చేస్తున్న అభివృద్ధికి నిజంగా హ్యాట్సాఫ్..! ??

చాకలిగుట్ట తండా – ఇప్పుడు అభివృద్ధికి చిరునామాగా మారుతోంది..

మొయినాబాద్ మున్సిపాలిటీలో 413 మందికి నూతన చేయూత పింఛన్లు

ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ

వితంతువులు 262, దివ్యాంగులు 142 మందికి లబ్ధి

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





మొయినాబాద్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన 413 చేయూత పింఛన్లను శనివారం అంజనీ దేవి గార్డెన్స్‌లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా వివిధ కేటగిరీల్లో నూతన పింఛన్లు మంజూరు చేయగా, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులను ఎంపిక చేసి పింఛన్లు అందజేశారు. ఇందులో వితంతు పింఛన్లు 262 మందికి, ఒంటరి మహిళల పింఛన్లు ముగ్గురికి, దివ్యాంగుల పింఛన్లు 142 మందికి, గీత కార్మికుల పింఛన్లు ఆరుగురికి మంజూరయ్యాయి. చేనేత కార్మికుల కేటగిరీలో ఒక్కరికి కూడా నూతన పింఛన్ మంజూరు కాలేదు. మొత్తం 413 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు అందించడంతో ఆయా కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట లభించనుంది. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్,మున్సిపల్ కౌన్సిలర్లు, చదువు శ్రీలత రామచందర్, కర్రోల శ్రీధర్, మద్యపాగు మహేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు తమలాంటి పేద, నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పలువురు కోరారు.

అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ముద్దం నర్సింహ యాదవ్

స్వామివారి ఆశీస్సులు అందుకున్న మాజీ కార్పొరేటర్



బోయిన్ పల్లి, నవంబర్ 14.(ప్రజా జ్యోతి): సాయి నారాయణపురి కాలనీలోని మానస సదన్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.పూజ నిర్వాహకుడు సుజన్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సాయి నారాయణపురి కాలనీ అధ్యక్షుడు నవీన్ చారి, అయ్యప్ప స్వామి భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

యెన్కెపల్లి చౌరస్తాలో భారీ ట్రాఫిక్ జామ్

రోడ్డుపై భారీ గేట్ ఏర్పాటు చేయడంతో వాహనదారులకు ఇబ్బందులు

ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినా పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

మొయినాబాద్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి చౌరస్తాలో శనివారం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డుపై ట్రాఫిక్ పోలీసులు భారీ గేట్ ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం కావడంతో హైదరాబాద్ నగరం నుంచి యెన్కెపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న క్రికెట్ మైదానాలకు పెద్ద సంఖ్యలో క్రికెట్ ఆడేందుకు యువకులు కార్లలో తరలివచ్చారు. దీంతో ఇప్పటికే రద్దీగా ఉండే చౌరస్తాలో వాహనాల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. మరోవైపు రోడ్డుపై ఏర్పాటు చేసిన భారీ గేట్ కారణంగా వాహనాలు ముందుకు వెళ్లేందుకు అవకాశం లేక ట్రాఫిక్ నిలిచిపోయింది. చౌరస్తాలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అత్యవసర పనులపై వెళ్లే వారు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాల్సిన ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ జామ్‌ను నియంత్రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు వినిపించాయి. ఇంత పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొంటున్నారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన భారీ గేట్‌ను ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా తగిన విధంగా నిర్వహించాలని, శనివారాలు, ఆదివారాల్లో క్రికెట్ మైదానాలకు వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రజ్ఞాత స్మార్ట్ కిడ్స్‌లో బాలల సందడి



చేవెళ్ల నవంబరు 14 (ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రజ్ఞాత స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ చిన్నారుల ఆటపాటలు, కేరింతలతో సందడిగా మారింది. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనిత మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని అన్నారు. విద్యతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని పేర్కొన్నారు. చిన్నారులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

భరద్వాజ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యం

అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చిన మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్



మొయినాబాద్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భరద్వాజ్ కాలనీలో శనివారం నిర్వహించిన సమావేశంలో నూతన కాలనీ కమిటీని ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు రెండేళ్ల పాటు పనిచేసే నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు ప్రధాన లక్ష్యాలుగా కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పి. మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ సలీం, డిప్యూటీ ఉపాధ్యక్షుడిగా కె. నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా గఫూర్ షేక్, సహాయ ప్రధాన కార్యదర్శిగా మీనయ్య, సంయుక్త కార్యదర్శిగా రమేష్, డిప్యూటీ సంయుక్త కార్యదర్శిగా ఆనంద్, వర్కింగ్ ఇన్‌చార్జిగా బి. కుమార్, కోశాధికారిగా కె. శ్రీకాంత్, సహాయ కోశాధికారిగా ఎ. వెంకట్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా జైపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. సహాయ ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా జహంగీర్, రవిరాజ్ నియమితులయ్యారు. న్యాయ సలహాదారుగా జైరాం రెడ్డితో పాటు పలువురిని సలహాదారులుగా, వివిధ కమిటీల బాధ్యులుగా నియమించారు. నూతన కమిటీ ఎన్నిక అనంతరం సభ్యులు మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్, 15వ వార్డు కౌన్సిలర్ అప్పాల సంధ్య సురేష్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందిస్తూ కాలనీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పి. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి గఫూర్ షేక్ మాట్లాడుతూ రాజకీయాలు, వ్యక్తిగత విభేదాలకు అతీతంగా కాలనీ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. కాలనీ ప్రజలందరి సహకారంతో భరద్వాజ్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



ఫార్చ్యూన్ అవెన్యూలో డ్రైనేజీ పైపుల అమరికలో లోపాల గుర్తింపు.. పనుల నాణ్యతపై తుడిమెళ్ల మల్లికార్జున్ ప్రత్యేక దృష్టి!

అల్వాల్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) కౌకూర్‌లోని ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు క్రాసింగ్‌ల వద్ద ఏర్పాటు చేస్తున్న 600 ఎంఎం వ్యాసం కలిగిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పైపుల అమరికలో స్థాయిల వ్యత్యాసాన్ని గుర్తించారు.వెంటనే ఈ విషయాన్ని ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పైపులను నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సరైన లెవల్స్‌లో అమర్చాలని సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు తప్పుగా అమర్చిన పైపులను తొలగించి, సరైన స్థాయిలో తిరిగి ఏర్పాటు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు, వర్షపు నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా ప్రవహించేలా పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా నాణ్యమైన అభివృద్ధి పనులు చేపట్టడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ పరిశీలనలో డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, శివరాజ్, అల్లి మల్లేష్, పండు, అబ్దుల్ సలాం, నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, చందు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉచిత మధుమేహ పరీక్షలు

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి

శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ లో గల ్రాజీ= స్టేడియంనందు ఉదయము గం. 6.15 ని. నుండి గం. 9.45 ని. వరకు ఉచిత మధుమేహ, రక్తపోటు,పల్స్ పరీక్షలు ఓమెగా/ టి ఆర్ కె హాస్పిటళ్ళ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ... శనివారం 160 దేశాలలో మధుమేహ వ్యాధి వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు,పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది.ఈ వ్యాధి సుమారు 100 కోట్ల ప్రజలు ఉన్న జనాభాలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 58.9 కోట్ల మంది పెద్దలు మధుమేహంతో జీవిస్తున్నారు. మధుమేహం మనం తీసుకునే ఆహారం నుండి ఉత్పత్తి అయ్యే గ్లూకోజ్ ను ప్రాసెస్ చేయడంలో వినియోగించుకోవడంలో శరీరము విఫలమయ్యే రుగ్మతే డయాబెటిక్ వ్యాధి అని అన్నారు. మారుతున్న జీవనశైలి,పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల కారణంగా దాదాపుగా ప్రతి కుటుంబములో ఒక డయాబెటిక్ పేషెంట్ ఉన్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉంది.యిది ఒక సైలెంట్ కిల్లర్.శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపిస్తూ మనిషి ఆయుష్షును తగ్గిస్తూ ఉంది,యిది దీర్ఘ కాలిక వ్యాధి, ఈ వ్యాధి వలన ఆర్థిక, ఆరోగ్య, ప్రాణవష్టం జరుగుతూ ఉంది. నష్ట నివారణకైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ సంయుక్తంగా వ్యాధిని అదుపులో ఉంచేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రపంచ వ్యాప్తంగా నవంబరు14వ తారీఖున ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరపు నినాదం ' మధుమేహంపై ముందస్తు చర్య.ఈ కార్యక్రమం ఈరోజునే నిర్వహించడానికి ప్రధాన కారణం ఇన్సులిన్ మందును కనిపెట్టిన సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టిన రోజు కావడమే అని అన్నారు.వ్యాధి నివారణకు వైద్యుల సలహాల మేరకు సమతుల్యమైన జీవనశైలిని పాటించాలి. పోషకాహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.వైద్యుల సలహా మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండ మందులు వాడాలి. అధిక పైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవాలి, గ్రీన్ ప్రొటీన్లు, ఆరోగ్య కరమైన క్రొవ్వులు ఉన్న ఆహారంపై దృష్టి పెట్టడం ముఖ్యం.యోగా, ధ్యానం,ఏరోబిక్ వ్యాయామం చేయాలి. ఆహారంలో ఉప్పు తక్కువగా వాడాలి. భోజన విషయంలో సమయపాలన పాటించాలి. వ్యాధిగ్రస్తులు తీసుకునే ఆహారం ఒక్కసారే కాకుండా కొద్దికొద్దిగా ఎక్కువ సార్లు తీసుకుంటూ ఉండాలి.ఆహారంలో తృణ ధాన్యాలను ఎక్కువగా ఉపయోగించాలి.సాధారణ టీ, కాఫీలను తగ్గించి లెమన్ టీ లేదా అల్లం త్రాగవచ్చు. అత్యధిక మధుమేహ వ్యాధి గ్రస్తులున్న దేశాలలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరగకుండా చూసుకోవడమే ఉత్తమ మార్గం అని తెలిపారు. సాధారణ షుగర్ లెవల్స్ తినక ముందు 70 నుండి 100.అలాగే తిన్న 2 గంటల తరువాత మందులు వాడకుండా 70 నుండి 120 ఉంటే వారికి డయాబెటిక్ లేనట్టు.అలాగే మందులు వాడకుండా హెచ్ బి ఏ 1సి (మూడు నెలల సరాసరి) 5.5 ఉంటే డయాబెటిక్ లేనట్టు. అంతకంటే ఎక్కువ ఉన్నయెడల వ్యాధి ఉన్నట్టే అని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు, జనార్ధన్, ఎం. ఎస్. నారాయణ,పాలం శ్రీను,నారాయణరెడ్డి, కౌండిన్యశ్రీ నండూరి వెంకటేశ్వరరాజు,బాల్‌రాజ్ మరియు హాస్పటల్ ప్రతినిధులు జాకీర్ హుస్సేన్ మరియు సందీప్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.



జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం..

టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీకి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అభినందనలు..

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ..

కుత్బుల్లాపూర్ నవంబర్14(ప్రజా జ్యోతి) ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా శనివారం సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి సత్కరించారు. నూతన కమిటీ సభ్యులను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని, సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ ఐక్యతతో ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తూ సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టిడబ్ల్యూజేఎఫ్ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.అనంతరం పేట్ బషీరాబాద్ సీఐ శ్రీధర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టుల సేవలు అభినందనీయమని సిఐ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నూతన కమిటీ సమన్వయంతో ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఏ. గోవిందరావు, కార్యదర్శి పి. బ్రహ్మచారి, ఉపాధ్యక్షుడు ఎం. దివాకర్, సంయుక్త కార్యదర్శి శ్రీశైలం,కమిటీ సభ్యులు కుమార్ గౌడ్, సాయిరాజ్, ప్రవీణ్, సుస్మిత రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ కాలనీలో పైపులైన్ లీకేజీకి మరమ్మతులు.. నీటి సరఫరా పునరుద్ధరణ

పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైన్ లీకేజీ కావడంతో కాలనీలో నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బంది సహకారంతో లీకేజీ అయిన పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. దీంతో కాలనీలో నీటి సరఫరా తిరిగి ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు సమస్యను వెంటనే పరిష్కరించినందుకు కౌన్సిలర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. సమస్యను పరిష్కరించడంలో సహకరించిన మున్సిపల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



యెన్కెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నూతన గ్రంథాలయం ప్రారంభం

రిబ్బన్‌ను కత్తిరించి ప్రారంభించిన 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్



మొయినాబాద్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శనివారం 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కావలి సంధ్య, ప్రధానోపాధ్యాయులు మధు మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మధు మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కావడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెంజర్లలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

హాజరైన సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్



కొత్తూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి) భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని, కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆయన చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి దేశ భాగ్యవిధాతలని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చాచా నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గౌస్, ఉపాధ్యాయ బృందం ప్రసన్నలక్ష్మి, వనజ, మంజుల, యశోద, అరవిందు, సరిత, శృతి, శ్వేత, కె. జ్యోతి, ఆశా వర్కర్ కె. లక్ష్మమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీజేపీ ఆగ్రహం

ఉమ్మడి నాచారం డివిజన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



ఉప్పల్,నవంబర్ 14, (ప్రజాజ్యోతి) శుక్రవారం ఉమ్మడి నాచారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారత్ సమ్మిట్ పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ ప్లీనరీ తరహాలో దేశంలో ఎలాంటి అధికారిక బాధ్యతలు లేని వ్యక్తులను ఆహ్వానించి, ప్రభుత్వ ప్రజాధనంతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించడం సరికాదని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజల పన్నుల రూపంలో వచ్చిన ప్రభుత్వ నిధులను రాజకీయ పార్టీ కార్యక్రమాలకు వినియోగించడాన్ని నిరసిస్తూ ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, రాగిరి మోహన్ రెడ్డి, వెంకట్ రావు, మల్కా ప్రకాష్, గొనె శ్రీకాంత్, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, రవికాంత్, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, వెంకట్ నాయక్, బాలు, శ్రీనివాస్ యాదవ్, సురేందర్ కిషోర్, తిరుపతి, సత్యనారాయణ యాదవ్, చోటే మియా తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు,

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

బోడుప్పల్‌లో అక్రమ మద్యం జోరు.. పట్టించుకోని అధికారులు!

కాలనీల్లో బెల్ట్ షాపుల విచ్చలవిడి వ్యాపారం
అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు.. ప్రజలకు తప్పని ఇబ్బందులు
మద్యం మత్తులో తరచూ గొడవలు.. మహిళలు, వృద్ధుల్లో ఆందోళన
అక్రమ మద్యం విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి

బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి: మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ ప్రాంతంలో అక్రమ మద్యం విక్రయాల వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దేవేందర్ నగర్, రాజీవ్ నగర్, అంబేద్కర్ నగర్ కాలనీల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, సంబంధిత శాఖల పర్యవేక్షణ కొరవడిందని ఆరోపిస్తున్నారు.

అర్ధరాత్రి వరకు అమ్మకాలు

వైన్స్ షాపుల పని వేళలు ముగిసిన తర్వాత కూడా కొన్ని ప్రాంతాల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో మద్యం సేవించి కొందరు రోడ్లపై హడావుడి చేయడం, అసభ్యంగా మాట్లాడటం, ద్విచక్ర వాహనాలపై వేగంగా సంచరించడం వల్ల కాలనీల్లో ప్రశాంతత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత ఘటనలతో పెరుగుతున్న భయం

గతంలోనూ మద్యం సేవించిన వ్యక్తుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరిగే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించాలి కాలనీల మధ్య అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. మేడిపల్లి పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కాలనీల్లో శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ



సోమాజిగూడ,నవంబర్14(ప్రజాజ్యోతి) : తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు, విశిష్ట అతిథుల సమక్షంలో ఈ కార్యక్రమం సృజనాత్మకత, వినోదం, స్ఫూర్తిదాయక అంశాలతో ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వినోద్ కె. అగ్రవాల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అతిథులుగా బంజారాహిల్స్ స్టార్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణులు డాక్టర్ జి. వేద ప్రకాష్, స్నేహ బంగ్, ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత శ్యామ్ సుందర్‌జీ లోయా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సి ఎస్ సీఈఓ, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, ఉపాధ్యక్షులు నరేష్ రాఠీలతో పాటు బోర్డు సభ్యులు అలీమ్ బేగ్, మనోజ్ రూపాని, శివ్ రతన్, ఎండి. అమిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపాలి అగర్వాల్, స్నేహ బంగ్ మాట్లాడుతూ చిన్నారుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేలా స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. ఈ వేడుకలలో కుమారి కృష్ణ కమల్ కిశోర్ బంగ్ చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం తొమ్మిది నెలల వయసులోనే 'స్పాస్టిక్ డిప్లెజిక్ సెరిబ్రల్ పాల్సీ' వ్యాధి బారిన పడిన ఆమె, తన అకుంఠిత దీక్ష, పట్టుదలతో పాటు తల్లి డాక్టర్ మీరా బంగ్ అందించిన నిరంతర ప్రోత్సాహంతో శారీరక, విద్యాపరమైన ఎన్నో సవాళ్లను అధిగమించిన తీరును వివరించారు.

పిల్లల ఆరోగ్య విద్యా భద్రతే బాలల దినోత్సవం

సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్

తాడిపర్తి లో ఘనంగా బాలల దినోత్సవం



యాచారం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): పిల్లల ఆరోగ్యం, విద్యా భద్రత సరైన మంచి పోషణ, వారి హక్కుల గురించి సమాజంలో అవగాహన కల్పించడం కోసమే బాలల దినోత్సవం జరుపుకుంటారని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లలే దేశానికి భవిష్యత్తు అని, వారు చదువులో ఉన్నతంగా రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లలతో కలిసి సంతోషంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముప్పిడి రమేష్, వార్డు సభ్యులు, హెడమాస్టర్ రాజేశ్వరి, స్కూల్ టీచర్స్, గ్రామ సెక్రెటరీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాల్లాకోడు--నవాంధ్ర రహదారికి మహర్దశ

-రూ. ఒక కోటి ఒక లక్ష యాభై వేలు బీటీ రోడ్డు పనులు ప్రారంభం
మండలంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు
బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన సొసైటీ చైర్మన్ సర్పంచ్
ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, సర్పంచ్ శ్రీకాంత్







బషీరాబాద్, నవంబర్ 14 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని హల్లాకోడు బ్రిడ్జి నుంచి నవాంద్గి గ్రామం వరకు రూ.1 కోటి 1 లక్ష 50 వేల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. నవాంద్గి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, నవాంద్గి సర్పంచ్ శ్రీకాంత్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, గ్రామ గ్రామస్తులు కలిసి టెంకాయ కొట్టి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నవాంద్గి నుంచి హల్లాకోడు మీదుగా కర్ణాటక సరిహద్దుకు వెళ్లే రహదారి ఎన్నో సంవత్సరాలుగా అధ్వానంగా ఉండేదన్నారు. గతంలో మెటల్ రోడ్డు నిర్మించి వదిలేయడంతో గుంతలు ఏర్పడి నిత్యం ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని హర్షం వ్యక్తం చేశారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండలంలో సుమారు రూ.400 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రుద్రారం--మైల్వార్, బషీరాబాద్--కరన్‌కోట్, మైల్వార్--లక్ష్మీనారాయణపూర్ మంతటి తాండూర్ తదితర రహదారుల పనులు కూడా వేగంగా సాగుతున్నాయని వివరించారు. మండలంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ నిధులు మంజూరు చేయించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, సర్పంచ్ శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ సర్పంచ్ శ్రీకాంత్, అజయ్ ప్రసాద్, ఆర్‌అండ్‌బిఏఈ సతీష్, రవీందర్ రెడ్డి,జీవన్గి మునీందర్ రెడ్డి, హల్లకోడు మాణిక్ రెడ్డి,ఆర్ఎంపి డాక్టర్ నరసింహులు,మాసాన్ పల్లి శ్రీనివాస్,రియాజ్,సతీష్, మైముద్ రాఘవేందర్,సత్తార్, రమేష్ దాదా, కిష్టప్ప, శామప్ప, రోడ్డు సుప్రవైజర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

అఖిల భారత కిసాన్ బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోడ సామేల్



యాచారం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15వ లక్షలాదిమందితో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోడ సామేల్ పిలుపునిచ్చారు. రాగన్నగూడ లోని సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించి గోడపత్రికలను ఆవిష్కరించారు. సామేల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికల మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిందని రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 నాటి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించింది రైతాంగానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నిలబెట్టుకోకపోగా రైతులకు ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగం వ్యవసాయ కూలీలు కార్మికులు మహిళలు విద్యార్థులు నిరుద్యోగ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నల్లగొండలో జరిగే 36వ అఖిల భారత కిసాన్ సభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తారని దీనికి ప్రారంభ సూచికంగా లక్షలాది మందితో జరిగే బహిరంగ సభలో కార్మికులు కర్షకులు సబ్బండ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మెథడిస్ట్ జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్తు

భక్తుల భద్రతకు పెద్దపీట.. సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా
వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా







ధారూర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): మండలంలో జరుగుతున్న మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తులు, సందర్శకుల భద్రత దృష్ట్యా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జాతర ప్రాంగణాన్ని శనివారం సందర్శించిన ఎస్పీ భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని అధికారులను ఆదేశించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్‌ను అందుబాటులో ఉంచామని, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, వాహనదారులు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలని సూచించారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, ధారూర్ ఇన్‌స్పెక్టర్ రఘురాం, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, భరోసా ఇన్‌స్పెక్టర్ ప్రమీలతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా కేజీబీవీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

మంచిగా చదువుకొని భవిష్యత్తులో ప్రయోజకులుగా ఎదగాలి
సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్





బషీరాబాద్, నవంబర్ 14 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నవాంద్గి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ హాజరై విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ చిల్డ్రెన్స్ డే అంటే పిల్లల దినోత్సవం భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న చిల్డ్రన్స్ డే జరుపుకుంటామని అన్నారు భారతదేశం మొదటి ప్రధానమంత్రి జోహార్ లాల్ నెహ్రూ గారి పుట్టినరోజు నవంబర్ 14 ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం పిల్లలు ఆయనను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలిచేవారు అందుకే ఆయన జ్ఞాపకార్థం ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకుంటాం అని అన్నారు విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ప్రయోజకులుగా ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ ను కేజీబీవీ ప్రిన్సిపాల్ టీచర్స్ బృందం కలిసి ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో 10+2 కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన








ఫోక్సో, కుటుంబ న్యాయస్థానాల ఏర్పాటుతో ప్రజలకు మరింత చేరువ కానున్న న్యాయ సేవలు

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లాలో న్యాయ సేవలను మరింత విస్తరించేందుకు ఫోక్సో, కుటుంబ న్యాయస్థానాలతో కూడిన 10+2 కోర్టు భవన సముదాయ నిర్మాణానికి శనివారం భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, వికారాబాద్ జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండలతో కలిసి శంకుస్థాపన చేశారు. హైకోర్టు న్యాయమూర్తులకు మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అటవీ వసతి గృహంలో న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించగా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ, జిల్లాలో నూతన కోర్టుల ఏర్పాటు న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కీలక ముందడుగు అని పేర్కొన్నారు. కోర్టుల్లో రోజురోజుకు కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించి కేసుల సంఖ్య తగ్గించేందుకు మీడియేషన్ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఫోక్సో న్యాయస్థానం ఏర్పాటు వల్ల బాలలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల విచారణ వేగవంతం కానుందని, కుటుంబ న్యాయస్థానం ద్వారా కుటుంబ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు మెరుగైన న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ న్యాయమూర్తి లాల్‌సింగ్ శ్రీనివాస నాయక్, హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు అనంతసేనా రెడ్డి, ఆకుల మహేష్ కుమార్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. లవ కుమార్, కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మాధవ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ యాదవ రెడ్డి, ఆర్డీఓ వాసుచంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, వివిధ కోర్టుల బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ అభివృద్ధిపై సీఎం, స్పీకర్ నిర్లక్ష్యం..!

నిధులు ఎక్కడ.? అభివృద్ధి ఏది.? ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్న ప్రభుత్వం
మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచే ప్రారంభించాలి
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 14(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్లక్ష్యం వహిస్తున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా విమర్శించారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి)ను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, నిధుల కేటాయింపులపై ప్రభుత్వాన్ని నిలదీశారు. మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మూసీ నది పుట్టిన ప్రాంతమైన వికారాబాద్ నుంచే శుద్ధి కార్యక్రమాన్ని ఎందుకు ప్రారంభించడం లేదని డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రశ్నించారు. "ముందు మూతిని శుభ్రం చేయకుండా, తోకను శుభ్రం చేస్తామంటే ఎలా ముఖ్యమంత్రి గారూ?" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. వికారాబాద్ పేరు ప్రస్తావించడానికి కూడా ముఖ్యమంత్రికి మనసు రావడం లేదని విమర్శించారు. ఇటీవల కొడంగల్‌లో మూడు రోజుల పాటు జరిగిన సమావేశాల్లో వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని నిధులు కోరారు? ఎన్ని నిధులు మంజూరు చేయించుకున్నారు? అనే విషయాలను ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, వికారాబాద్ అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించడంలో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. స్పీకర్ ముఖ్యమంత్రిని నిధులు అడగలేకపోయారా? అడిగినా ప్రభుత్వం స్పందించలేదా? అని నిలదీశారు. తమ ప్రాంతానికి స్పీకర్ పదవి రావడంతో వికారాబాద్ ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని, కొడంగల్ తర్వాత వికారాబాద్‌కే అత్యధిక నిధులు వస్తాయని భావించారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం జిల్లా అభివృద్ధి పరిస్థితి చూస్తే నిరాశే మిగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి జిల్లా అభివృద్ధి విషయంలో ఏదైనా కుట్ర చేస్తున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. "వికారాబాద్ జిల్లా జోలికి వస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. జిల్లా ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నాం" అని డాక్టర్ మెతుకు ఆనంద్ హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు తగిన నిధులు కేటాయించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రయాణికులకు రాయితీపై టికెట్ల జారీ

వెల్లడించిన డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్





తాండూరు నవంబర్ 14 ప్రజా జ్యోతి :- తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా కొనసాగుతున్న తాండూరు ఆర్టీసీ డీపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ మంత్లీ సీజన్ టికెట్ లను ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రాయితీలు కల్పిస్తు జారి చేయనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో దూర పరిమితి లేకుండా (నెల రోజుల) పాటు చెల్లుబాటు అయ్యేవిదంగా ప్రత్యేక పాసులు జారీ చేయడంతో పాటు టోల్ ఛార్జీలపై రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, ఈ-డీలక్స్ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం, ఎంపిక చేసిన నగరాల్లో ఆదివారం ఉచిత ప్రయాణం వంటి రాయితీల ప్రకటించారు. అలాగే రూ.20తో కాంబి టికెట్ సదుపాయం కూడ అందుబాటులో ఉందన్నారు. నెలంతరంగా పాసులు పొందిన ప్రయాణికులు సూపర్ లగ్జరీ, ఆపై కేటగిరీ బస్సుల్లో 10 శాతం రాయితీ పొందవచ్చు అన్నారు. అంతే కాకుండా రెండు నెలల పాస్‌పై 5 రోజులు, మూడు నెలల పాస్‌పై 10 రోజుల అదనపు వ్యాలిడిటీ కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు టోల్ ఛార్జీల్లో ప్రత్యేక రాయితీ ఉందని పేర్కొన్నారు.ఇందులో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు తెలంగాణ రాష్ట్ర రావణా సంస్థ తాండూర్ డిపోలో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు



తాండూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి):-వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండలపై కొలువు దీరిన శ్రీ అనంత పద్మనాభ స్వామిని జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు దర్శించుకున్నారు. అనంతరం అనంతగిరి కొండల పైన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ పరిసర ప్రాంతంలో భక్తుల సౌకర్యార్థం ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో తో ప్రత్యేకంగా చర్చించామని చెప్పారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు సుదూర ప్రాంతాలనుంచి వచ్చే యాత్రికులకు కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చూడాలని సూచించినట్లు చెప్పారు. అత్యంత ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రాంతం కావడంతో మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర మంత్రితో సంప్రదించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





బషీరాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం రెడ్డిగానాపూర్ కు చెందిన ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులో గచ్చిబౌలి ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ రెడ్డిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

శాంతినగర్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తా

పార్క్ వద్ద హైమాక్స్ లైట్ల ఏర్పాటు

అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్తా

28వ వార్డ్ కౌన్సిలర్ మల్లేశం



తాండూరు నవంబర్ 14 ప్రజా జ్యోతి:- తాండూర్ పట్టణం శాంతినగర్ లో వార్డ్ నెంబర్ 28లో గల పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని 28వ వార్డు కౌన్సిలర్ నాగారం మల్లేశం గుర్తు చేశారు. శాంతినగర్ పార్క్ వద్ద నూతన ఐమాక్స్ లైట్లు అమర్చి కొత్త కాంతులు వెదజల్లేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాంతినగర్ కాలనీవాసులు అందరు కూడా ఈ పార్కు అందుబాటులో ఉండడంతో సంతోషం వ్యక్తం చేసినట్లు చెప్పారు. వార్డును అభివృద్ధి చేయడం కోసం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డు అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, సహకారంతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశీస్సులతో మరిన్ని నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. వార్డు అభివృద్ధి కోసం ఏ విధమైన ఇబ్బందులు కాకుండా సహకరిస్తున్న 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమీర్ కృషి అభినందనీయమన్నారు.

ధారూర్ మెథడిస్ట్ జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్తు

భక్తుల భద్రతకు ప్రాధాన్యత

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): ధారూర్ మండలంలో జరుగుతున్న మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తులు, సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. శనివారం జిల్లా ఎస్పీ జాతర ప్రాంగణాన్ని సందర్శించి పోలీస్ భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసి రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతరలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్‌ను అందుబాటులో ఉంచామని, ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. భక్తులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను నిలిపి పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జాతర విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని ఎస్పీ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులు తమ విలువైన వస్తువులు, నగదు, మొబైల్ ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, ధరూర్ ఇన్‌స్పెక్టర్ రఘురాం, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, భరోసా ఇన్‌స్పెక్టర్ ప్రమీల తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆచార్యుల నిరంతర ప్రశిక్షణ వర్గ శిబిరం





విద్యాబోధనలో నైపుణ్యాలు, మెలకువలపై ఆచార్యులకు ప్రశిక్షణ

పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో వికారాబాద్ సంకుల స్థాయి ఆచార్యుల నిరంతర ప్రశిక్షణ వర్గ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ఈ ప్రశిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ఆలూరి వెంకటేశం, కోశాధికారి చంద్రమౌళి, జిల్లా శారీరక్ ప్రముఖ్ రాతికింది నరసింహులు, ప్రధానాచార్యులు కె. మల్లేశం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆచార్యులకు విషయాల వారీగా బోధనా పద్ధతులు, నైపుణ్యాలు, బోధనలో పాటించాల్సిన మెలకువలపై ప్రశిక్షణ అందించారు. బోధన ప్రబంధకులు గాండ్ల లక్ష్మణ్ ప్రాథమిక స్థాయి గణిత శాస్త్రంలోని అంశాలు, గణిత సమస్యలను సులభమైన పద్ధతుల్లో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించే విధానాలను వివరించారు. కావలి చంద్రమౌళి తెలుగు భాషా బోధనలోని నైపుణ్యాలు, వ్యాకరణ అంశాలపై ప్రశిక్షణ ఇచ్చారు. వీరానందం ఉన్నత స్థాయి తెలుగు బోధనా పద్ధతులు, వ్యాకరణ అంశాలు, నిరంతర సమగ్ర మూల్యాంకనంపై అవగాహన కల్పించారు. ప్రవీణ్ ఉన్నత స్థాయి గణిత బోధన ప్రమాణాలు, నిర్మాణాత్మక, సంగ్రహాత్మక మూల్యాంకన పద్ధతులతో పాటు గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రాథమిక అంశాలను సులభంగా నేర్పించే విధానాలను వివరించారు.ఈ సందర్భంగా భాషా బోధనపై మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల్లోని పాఠాలను చదివించడం మాత్రమే భాషా బోధన కాదని, వారు స్వయంగా ఆలోచించడం, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం, ఇతరులు చెప్పేది శ్రద్ధగా వినడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడం, సొంతంగా రాయడం వంటి నైపుణ్యాలను అలవర్చాలని సూచించారు. అప్పుడే విద్యార్థుల్లో నిజమైన భాషా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ ప్రశిక్షణ వర్గంలో మొత్తం 52 మంది పాల్గొన్నారు. ఇందులో 34 మంది మాతాజీలు, 11 మంది ఆచార్యులు, నలుగురు బోధన ప్రబంధకులు పాల్గొన్నారు. అదనంగా శారీరక్, యోగ్, చాప్ తదితర అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాల్లోని పాఠశాలల నుంచి ఆచార్యులు, మాతాజీలు హాజరై ప్రశిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా శాంతి మంత్రంతో కార్యక్రమాన్ని ముగించారు.

కూచిరాజ్ పల్లి లో సంపూర్ణ మద్యపాన నిషేధం


గ్రామ కమిటీ ప్రజలందరి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం



కమాన్ పూర్ : మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజ్ పల్లిలో గ్రామ ప్రజలందరి సమక్షంలో శనివారం గ్రామ కమిటీ పెద్దలు, పార్టీలకు అతీతంగా ఏక పక్ష నిర్ణయం తీసుకొని వారి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించారు. గ్రామ కమిటీ తీర్మానం, నిబంధనకు కట్టుబడి ఎవ్వరు కూడా బెల్టు షాపులు నిర్వహించవద్దని వారు ఏకగ్రీవ తీర్మానం చేసి, మంథని ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం కూడా అందజేసి సహకారం అందించాల్సిందిగా ఎక్సైజ్ సిబ్బందిని వారు కోరారు. గ్రామంలో బెల్టు షాపులు నిర్వహించడం వల్ల ప్రజలు మద్యానికి బానిసై గ్రామంలో ఉన్న యువత, ప్రజలు, మహిళలు సైతం మద్యానికి బానిసై, విచక్షణ, ఆలోచన జ్ఞానాన్ని మరిచి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, పెడదారి పడుతున్నారని వారు అన్నారు. బెల్టు షాపుల్లో అమ్మే కల్తీ మద్యాన్ని సామాన్య ప్రజలు సేవించడం వల్ల వారి ఆరోగ్యం చెడిపోతుందని, రోజంతా కూలి పని చేసుకొని సంపాదించిన డబ్బులను కుటుంబ పోషణకు వాడకుండా, తాగుడుకు ఖర్చు పెడుతూ ఆర్థికంగా సైతం నష్టపోతున్నారని వారు అన్నారు. గ్రామంలో ముఖ్యంగా ఈ బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల మద్యం రాత్రి, పగలు తేడా లేకుండా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడంతో విపరీతంగా మద్యం తాగుతూ కుటుంబాల్లో గొడవలకు కూడా దారి తీస్తున్నాయి. ఈ సమస్యలు అన్నింటిని దృష్టిలో ఉంచుకొని బెల్ట్ షాపులను సహించే ప్రసక్తి లేదన్నారు. గ్రామ కమిటీ నిబంధనలు అతిక్రమించి గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినచో, మద్యం షాపుల దగ్గర వెళ్లి మద్యం సేవించిన ఎడల వారిపై లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ కమిటీ తీర్మానం చేశారు. ఆ జరిమానా డబ్బులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి చట్టరీత్యా చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందని గ్రామ ప్రజలందరూ హెచ్చరించారు. కావున గ్రామ ప్రజలందరి మేలు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన నిర్ణయానికి ప్రజలందరూ ఈ నిబంధనలకు కట్టుబడి సహకరించాలని గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి రాజయ్య సభ్యులు కామణి రమేష్, మాదేశి శ్రావణ్ కుమార్, అంబటి నర్సింగ్, మిట్టపల్లి కిషోర్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నాగేల్లి జానీ, సామాజిక సేవకుడు దూడపాక శ్రీధర్, నక్క వివేక్, అంబటి కొమురయ్య, అంబటి సదానందం, లోడీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ మాదేశి పద్మ, యూత్ సభ్యులు అంబటి సాయి, దాసరి కుమార్, కామణి వెంకటేష్, వేముల మధు, కామణి పవన్, మిట్టపల్లి సాయి, మాదేశి మహేష్ కుమార్ పాల్గొన్నారు..

బాలల నవ్వుల్లోనే భావి భారత భవిష్యత్తు -- ఎం.డి. ఉస్మాన్ అలీ





పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు కవిత అంకితం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బహుజన రచయితల సాహిత్య అకాడమీ ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఉస్మాన్ అలీ రచించిన 'తోటలో పూచిన గులాబీలు' అనే కవిత చిన్నారుల్లో స్ఫూర్తి నింపేలా సాగింది.

తోటలో పూచిన గులాబీళ్ళ...
పిల్లలంతా నవ్వాలంటూ....
నేటి బాలలే రేపటి పౌరులు
దేశ కీర్తిని పెంచాలంటూ.....
చాచా నెహ్రూ... బాలల నేస్తం...
చాచా నెహ్రూ జయంతి నవంబర్ 14
బాలల దినోత్సవం సందర్భంగా.. నా ఈ చిన్న కవిత చిన్నారి పాపల అందరికీ అంకితం అని ఉస్మాన్ అలీ తెలిపారు.
గుబాబీ పువ్వుల్లా నవ్వేటి చిన్నారులారా..
కల్మషం ఎరుగని మనసున్న ఓ బంగారు పాపల్లారా.....
ఆటపాటలతో సాగిపోయే మీ అడుగులు
భవిష్యత్తుకు బంగారు వేసే వెలుగులు....
గుబాబీ పువ్వులే నవ్వేటి చిన్నారులారా
పుస్తకాలతో స్నేహం చేసి జ్ఞానాన్ని పెంచండి
మంచి నడవడికలతో అందరి మనసులు గెలవండి.....
ఓటమి ఎదురైనా బెదరక ముందుకు సాగండి
విజయ శిఖరాలను అందుకునే శక్తిగా మారండి
కులమత బేధాలు లేని మీ స్నేహమే మాకు ఆదర్శం.....
సమైక్యతను చాటి చెప్పే ప్రేమ గీతమే మీ పాట
గుబాబీ పువ్వులే నవ్వేటి చిన్నారులారా..
దేశానికి వెలుగు మీరే.... ప్రగతికి... తొలి అడుగు మీరే..
నెహ్రూ జీ ఆశయాల భావి భారత భాగ్య విధాతలు మీరే..
ఆటపాటలతో ఆనందంగా ఎదగండి
చదువుల తల్లి ఒడిలో విజ్ఞానం పొందండి
మంచి మాటలు నేర్చి. పెద్దలను గౌరవించండి
దేశభక్తి నీ గుండెల్లో నింపుకోండి
నేటి బాలలే రేపటి దేశ పౌరులని చాటండి
ప్రగతి పతంలో మన దేశాన్ని నిలపండి
నెహ్రూజీ కలలు కన్న దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చండి
గుబాబీ పువ్వల్లే నవ్వేటి చిన్నారులారా

భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రతిష్ఠా మూర్తుల ఊరేగింపు

నాగసమందర్‌లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గ్రామ వీధులు





ధారూర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): ధారూర్ మండలం నాగసమందర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అఖండ దీపారాధన, గంగా సేకరణ, నాంది సమారాధన, అంకురారోపణ, యాగశాల ప్రవేశం, పంచగవ్య ప్రాశనం, వాస్తుపూజ, నవగ్రహ పూజ, ప్రధాన కలశ స్థాపన తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠాపనకు సిద్ధం చేసిన మూర్తులను గ్రామ వీధుల గుండా మేళతాళాలు, కళాబృందాల నృత్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఊరేగింపులో గ్రామ ప్రజలు, మహిళా భక్తులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రతిష్ఠా మూర్తులను దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. సాయంత్రం ప్రముఖ వక్త ప్రొఫెసర్ మాంతయ్య స్వామిచే ఆధ్యాత్మిక ప్రవచనన్ని భక్తులు తిలకించారు.

మూడు బడ్జెట్లు.. అవే హామీలు.. అమలెక్కడ?..

ఆరు గ్యారంటీల వైఫల్యాలపై రాహుల్‌కు హరీశ్‌రావు ప్రశ్నలు!

హైదరాబాద్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు పొంతన లేదని ఆరోపించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ మూడేళ్లలో రూ.5 వేల కోట్ల లోపే కేటాయించారని ఆరోపించారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఒక్క శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించే 'అంబేడ్కర్ అభయహస్తం' పథకాన్ని ప్రకటించారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 31 శాతం వాటా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ రెండు హామీల అమలులోనూ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు. యూత్ డిక్లరేషన్‌లో భాగంగా 365 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ తెలిపారు. కానీ ఇప్పటివరకు 10 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆశించిన ప్రయోజనం అందలేదని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల 'విద్యా భరోసా కార్డు' ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. మైనారిటీ డిక్లరేషన్‌లో భాగంగా రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్ల